# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 200. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.26.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## న్యాయవాదులు రజతోత్సవంలో భాగంకావాలి

వరంగల్ లీగల్, ఏప్రిల్ 25 :అమృత్ తెలంగాణ: రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెన్నంటి నిలిచిన న్యాయవాదులు పార్టీ రజతోత్సవ సంరంభంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సోమ భరత్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ పార్టీ ఆఫీసులో వరంగల్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. న్యాయవాదులు మౌనంగా ఉంటే అది ఉగ్రవాదానికి మించిన నేరమవుతుందని చెప్పారు బీఆర్ఎస్ సభపై కుట్రలు బీఆర్ఎస్ సభపై రాష్ట్ర ప్రభుత్వం రోజుకో కుట్రకు తెరలేపుతున్నది. తాజాగా మహబూబాబాద్ జిల్లా రవాణాశాఖ అధికారి ప్రైవేటు పాఠశాలల బస్సులను ఇతరత్రా వినియోగించొద్దని ఉత్తర్వులు జారీచేశారు. అలా వినియోగిస్తే అపరాధ రుసుముతో పాటు బ స్సులను సీజ్ చేస్తామని, సీటుకు రూ.3285 పన్ను వ సూలు చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా సభను అడ్డుకుంటున్నదని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు.

## ఏడో రోజుకు చేరిన కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మె

ఉస్మానియా యూనివర్సిటీ :అమృత్ తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంటాక్ట్ అధ్యాపకులు చేస్తున్న సమ్మె శుక్రవారంతో ఏడో రోజుకు చేరింది. ఉస్మానియా యూనివర్సిటీలో పెద్ద ఎత్తున మహిళా అధ్యాపకులతో సహా అందరూ హాజరై లేడీస్ హాస్టల్ ఎదురుగా మెయిన్ రోడ్డుపై మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అధ్యాపకులందరూ పక్కనే ఉన్న ఎల్లమ్మ తల్లి గుడికి వెళ్లి అధికారులు ఎవరూ తమకు సహకరించడంలేదని, ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించే విధంగా దీవించాలని ఎల్లమ్మ తల్లికి తమ వినతి పత్రాన్ని అందజేశారు. తమ నిరవధిక సమ్మెలో భాగంగా ఓయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కశ్మీర్‌లోని ఉగ్రదాడిలో మరణించిన పర్యాటకులకు నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# నగరంలో పాకిస్థానీయులు

చార్మినార్, ఏప్రిల్ 25 అమృత్ తెలంగాణ: పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో సిటీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. సున్నిత ప్రాంతాలపై దృష్టి పెట్టడంతో పాటు హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపడంపై కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చిన కారణంగా వారి వివరాలపై ఆరాతీస్తున్నారు. ఇప్పటివరకు ఎస్‌బీలో రిజిస్టర్ చేసుకున్నవారెందరు, ప్రస్తుతం అనధికారికంగా ఎంతమంది ఇక్కడ నివాసముంటున్నారు. అసలు వారు చేస్తున్న పనులేంటనే విషయాలపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాతబస్తీలోని పలుప్రాంతాల్లో తమ ఇన్‌ఫార్మర్లను అడిగితెలుసుకుంటున్నారు. ప్రస్తుతం నగరంలో రెండు ప్రధాన కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో అడుగడుగునా కట్టుదిట్టమైన భద్రత కూడా ఏర్పాటు చేశారు. మరోవైపు కేంద్రం అన్ని రాష్ట్రాలలో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. ఈ మేరకు ముందుగా స్థానికంగా ఉంటున్న పాకిస్తానీయులను గుర్తించి వారి వివరాలను కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద ఎవరైనా ఉంటే 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉ ంది.

పోలీసుల స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్..

భారత్‌తో పాకిస్తాన్ సంబంధాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. దేశంలో ఉన్న పాకిస్తానీయులను బయటకు పంపడానికి కేంద్రం సిద్ధమైంది. ఈమేరకు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో పాకిస్తానీయుల వివరాల సేకరణలో ఇంటిలిజెన్స్ పోలీసులు నిమగ్నమయ్యారు. హైదరాబాద్‌కు వచ్చే అన్ని దేశాల వాళు తమ వివరాలను శంషాబాద్‌లోని మామిడిపల్లి వద్దనున్న ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలి. పాక్, బంగ్లా దేశీయులు మాత్రం పాతబస్తీలోని పురానాహవేలిలో ఎస్‌బీ ఆధీనంలో ఉన్న పాక్, బంగ్లా కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఈ విభాగంలో ఇప్పటివరకు 208 మంది పాకిస్తానీయులు రిజిస్టరై ఉన్నారు.

ఇందులో లాంగ్‌టర్మ్ వీసా కలిగినవాళ్లు 156 మంది ఉన్నారు. ఇక్కడి వారిని వివాహం చేసుకున్న వారితో పాటు వారి రక్త సంబంధీకులకు ఈ వీసాలు జారీ చేస్తూ ఉంటారు. మరో 13 మంది విజిట్, బిజినెస్ వీసాలు(షార్ట్ టర్మ్)వీసాలు కలిగి ఉండగా, మిగతావన్నీ మెడికల్ వీసాలని పోలీసులు చెబుతున్నారు. నగరంలోని పాకిస్థానీల్లో సార్క్ వీసా కలిగిన వాళ్లెవరూ లేరని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో నగరంలోని పాకిస్తానీయులు ఎక్కువగా నివసిస్తున్న పాతబస్తీ ప్రాంతంలో పోలీసులు స్పెషల్ వెరిఫికేషన్ డ్రైవ్ చేపట్టారు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా ఇంకా ఎంతమంది అక్రమంగా హైదరాబాద్‌లో ఉన్నారనే దిశగా పోలీసుల డ్రైవ్ జరుగుతోంది.

మరికొందరు బిజినెస్, మెడికల్ వీసాలపై వచ్చి ఇక్కడే ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు తయారు చేసుకుని తమ ఐడెంటీని మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని వారి విషయంలో కూడా పోలీసులు సీరియస్‌గా తీసుకుంటున్నారు. నగరంలో ఉన్న పాకిస్తానీల్లో ప్రస్తుతం ఎంత మంది హైదరాబాద్ లో ఉన్నారు.. ఎవరెవరు పాకిస్తాన్‌కు రిటర్న్ వెళ్లారనే వివరాలను ఇమ్మిగ్రేషన్ నుంచి పోలీసులు తీసుకుంటున్నారు. మరి ఇప్పటివరకు ఎంతమంది వెళ్లారనేది మాత్రం ఖచ్చితమైన వివరాలు ఇంకా పోలీసులకు అందలేదు.



మరోవైపు కేంద్రం చాలా సీరియస్‌గా సిటీలో ఉన్న పాకిస్తానీయులను వెనక్కు పంపాలని ఆదేశాలు జారీ చేయడంతో వారి లో కొందరు ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. పాతబస్తీలోని పలుప్రాంతాల్లో ఈ విధంగా తలదాచుకున్నవారి వివరాలు సేకరిస్తూనే వారిని బలవంతంగా తిరిగి వెన క్కు పంపడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. గడువు ముగిసిన తర్వాత ఎవరైనా ఉన్నట్లుగా తేలితే వారిని, వారికి ఆశ్రయమిచ్చిన వారిపై కఠినచర్యలు తప్పవని, ఇది దేశభద్రతకు సంబంధించిన అంశమని పోలీసులు హెచ్చరించారు.

పోలీస్ నిఘాలో భాగ్యనగరం..!

పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో సిటీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హెచ్ఐసీసీలో శుక్ర, శనివారాల్లో భారత్ సమ్మిట్, వచ్చేనెల 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చే వారంతా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న హొటల్స్‌లో బసచేయనున్నారు. దేశంలో టెర్రరిస్ట్ హిట్ లిస్ట్‌లో ఉ ండే నగరాల్లో హైదరాబాద్ ఒకటి కావడంతో భద్రతను మరింత కట్టుదిట్లం చేస్తున్నారు.

నిఘావర్గాలు ఎప్పటికప్పుడు హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లతో కోఆర్డినేట్ చేసుకుంటూ తాజా పరిణామాలను, సిటీలో జరుగుతున్న వ్యవహారాలను ప్రత్యేకించి సున్నితమైన ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. నగరంలో అనుమానిత, సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక కార్యక్రమా లు, జాతీయ, అంతర్జాతీయ అతిథుల రాక సందర్భంగా తనిఖీలు కూడా ముమ్మ రం చేశారు. ఉగ్రవాద దాడులు ఎక్కడ జరిగినా హైదరాబాద్ మూలాలకు లింక్ ఉండే అవకాశముంటుందని,అందుకోసమే దేశంలో ప్రధా న నగరాల్లో ఒకటిగా హైదరాబాద్‌లో ఇటువంటి సమస్యలు తలెత్తినప్పుడు హైఅలర్ట్ ప్రకటించి భద్రత పెంచుతామని ఒక పోలీస్ అధికారి తెలిపారు.

నల్లరిబ్బన్లతో ముస్లింల ప్రార్థనలు..!

పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మక్కామసీదులో ముస్లింలు నల్ల రిబ్బన్లు దరించి ప్రత్యే క ప్రార్థనలు చేశారు. ఉగ్రవాద దాడిపై ఎంఐ ఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ పిలుపుతో పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. ప్రార్థనల అనంతరం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొంతదూరం ర్యాలీ నిర్వహించారు.మరోవైపు శాస్త్రిపురంలోని మసీదు వద్ద నమాజ్‌కు ముందు అసదుద్దీన్ ఒవైసీ నల్ల రిబ్బన్లు పంపిణీ చేశారు. ఆయన నల్ల రిబ్బన్‌ను దరించి ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# పాక్ జాతీయులను గడువులోగా పంపండి

## సిఎంలతో మాట్లాడిన హెూం మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: గడువులోగా పాకిస్తానీయులందరూ దేశం విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదేశించారు. శుక్రవారం నాడు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన ఫోన్ చేసి మాట్లాడారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సార్క్ వీసా పొడిగింపు పథకం కింద గతంలో చాలామంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో వారందరూ 48గంటల్లోగా దేశాన్ని విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలతో కేంద్ర హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 27వ తేదీలోగా పాక్ జాతీయుల వీసాల రద్దయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాల వీసాలు, దౌత్య, అధికారిక వీసాలు మినహా పాక్ జాతీయులందరికీ జారీ అయిన వీసాలను ప్రభుత్వం రద్దు చేసింది. 27నుండి ఇవి అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకుంది. మెడికల్ వీసాలు 29వరకు మాత్రమే అమల్లో వుంటాయి.

పాక్‌కు ఒక్క చుక్క నీరు చేరకుండా చర్యలు


పాకిస్తాన్‌కు ఒక చుక్క నీరు కూడా వెళ్లకుండా వుండేలా చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ తెలిపారు. సింధు నది నుండి ఒక్క చుక్కను కూడా పాక్‌ను చేరబోనివ్వబోమని ఆయన ఎక్స్‌లో శుక్రవారం పోస్టు పెట్టారు.

పహల్గాం దాడిని ఖండించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) శుక్రవారం తీవ్రంగా ఖండించింది. ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి, శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. బాధితులు ఏ మతానికి చెందినవారో అడిగి మరీ హతమార్చడం తమను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొంది. సకాలంలో దీనిపై చర్యలు తీసుకోకపోతే ప్రజాస్వామ్య పరిధి కుంచించుకుపోవడానికి, బెదిరింపులకు, అణచివేత చర్యలకు దారి తీయవచ్చని హెచ్చరించింది. పైగా మతాల మధ్య సామరస్యత దెబ్బతింటుందని, స్వేచ్ఛా, సమానత్వపు హక్కులు, జీవనోపాధి సహా వివిధ మానవ హక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడతాయని పేర్కొంది.

లష్కరే తీవ్రవాదుల ఇళ్ళ కూల్చివేత

పహల్గాం ఉగ్ర దాడిలో పాల్గొన్నారని అనుమానిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన ఇరువురు తీవ్రవాదుల ఇళ్ళను కూల్చివేసినట్లు శ్రీనగర్‌లోని పలు మీడియా సంస్థలు తెలిపాయి. పుల్వామా జిల్లాలో త్రాల్ అసిఫ్ షేక్ ఇంటిని, అనంతనాగ్‌లోని బిజ్‌బెహరాలో ఆదిల్ థోకర్ ఇంటిని పేలుడు పదార్థాలు ఉపయోగించి పేల్చివేసినట్లు




మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా ఈ కూల్చివేతలపై పోలీసులు ఎలాంటి ప్రకటన జారీ చేయలేదు.

న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని తప్పుబట్టిన అమెరికా

పహల్గాం దాడిపై న్యూయార్క్ టైమ్స్ ఇచ్చిన వార్తా కథనాన్ని విదేశాంగ వ్యవహారాలపై అమెరికా ప్రతినిధుల సభా కమిటీ తీవ్రంగా తప్పుబట్టింది. 'కాశ్మీర్‌లో తీవ్రవాదులు 24మంది పర్యాటకులను కాల్చివేశారు.' అన్న శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ వార్తను ప్రచురించింది. ఈ తీరును తీవ్రంగా విమర్శిస్తూ సభా కమిటీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. "హే న్యూయార్క్ టైమ్స్ మీరు చేసిన తప్పును మేం సరిదిద్దాం. ఇది సాధారణమైన మిలిటెంట్ల దాడి కాదు. ఇదొక ఉగ్ర దాడి, ఉగ్రవాదానికి వచ్చేసరికి, అది భారత్ లేదా ఇజ్రాయిల్ ఏదైనా సరే న్యూయార్క్ టైమ్స్ వాస్తవికతను తొలగిస్తుంది." అని వ్యాఖ్యానించింది. ఆ పోస్టులో శీర్షికలోని మిలిటెంట్లు అనే పదాన్ని కొట్టివేసి టెర్రరిస్టు అనే పదాన్ని ఎరుపు అక్షరాలతో రాసింది.

భారత్ యత్నాలను ఖండిస్తూ పాక్ సెనెట్ తీర్మానం ఆమోదం

పహల్గాం దాడిని పాకిస్తాన్‌తో ముడిపెట్టడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలను తిరస్కరిస్తూ పాకిస్తాన్ సెనెట్ శుక్రవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత లష్కరే తోయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) ఈ దాడికి పాల్పడింది. పాకిస్తాన్ డిప్యూటీ ప్రధాని ఇషాక్ దర్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా, ఏకగ్రీవంగా ఆమోదించబడింది. జల తీవ్రవాదం లేదా సైనిక కవ్వింపు చర్యలతో సహా ఎలాంటి దురాక్రమణ చర్యలనైనా ఎదుర్కొనడానికి, దేశ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలను కాపాడుకోవడానికి పాకిస్తాన్ కట్టుబడి వుందని ఆ తీర్మానం పేర్కొంది.

## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ

అమృత్ తెలంగాణ: భారతీయులంతా ఐక్యంగా ఉండటం చాలా అవసరమని, తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, ఈ దాడికి ప్రతిగా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని ఆయన స్పష్టంచేశారు. ఇవాళ శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో, సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం ఉగ్రదాడి బాధితులను కలిసి మాట్లాడారు. సమాజాన్ని ముక్కలు చేయడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని అని రాహుల్‌గాంధీ అన్నారు.



భారతీయులంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కశ్మీర్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరమని, మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తాను లెఫ్టినెంట్ గవర్నర్‌తో, ముఖ్యమంత్రితో భేటీ అయ్యానని, దాడి గురించి వారు వివరించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారిద్దరికీ తాను హామీ ఇచ్చానని తెలిపారు.

## 27న చరిత్రాత్మక సభ: ఎమ్మెల్యే తలసాని

అమృత్ తెలంగాణ: ఎలతుర్తిలో 27న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చరిత్రాత్మక సభ జరగబోతున్నదని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నేతలతో నియోజక వర్గాల వారీగా ఏర్పాట్లపై తలసాని సమీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, సురభి వాణీదేవి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, కేపీ వివేకానంద్, ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చలో వరంగల్ పోస్టర్‌ను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిషరించారు. కాంగ్రెస్ అనేక




మోసపూరితమైన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజల ఆగ్రహానికి గురవుతున్నదని తలసాని విమర్శించారు. తిరిగి కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కశ్మీర్‌లోని పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.

## విద్యార్థినుల వీడియోలు తీసిన వార్డెన్

ఘట్‌కేసర్, ఏప్రిల్ 25:అమృత్ తెలంగాణ: హాస్టల్ వార్డెన్ విద్యార్థినుల ప్రైవేటు వీడియోలు,ఫొటోలు తీసి ఇతరులకు పంపిస్తున్నారని ఆరోపిస్తూ వీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం తరగతులను బహిష్కరించి కళాశాల ముందు ఆందోళనకు దిగారు. దీంతో కళాశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్ శివారులోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాలలో బాలికల హాస్టల్ వార్డెన్‌గా రూప విధులు నిర్వహిస్తుంది. ఆమె ఇటీవల విద్యార్థినుల ప్రైవేటు ఫొటోలు, వీడియోలు తీసి ఇతరులకు పంపిణీ చేస్తున్నట్లు విద్యార్థినులు గుర్తించారు. ఈ రోజు అనుమానం వచ్చిన విద్యార్థినులు ఆమె ఫోన్ లాక్కుని చూడగా అందులో విద్యార్థినుల, వీడియోలు, ఫొటోలు కనిపించాయి. వాటిని బాయ్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ సత్యనారాయణకు పంపిస్తున్నట్లు గుర్తించి ఆందోళనకు



దిగారు. కళాశాలలోని అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులు తరగతులు బహిష్కరించి కళాశాల గేటు వద్దకు వచ్చి వార్డెన్ రూప, చీఫ్ వార్డెన్ సత్యనారాయణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే సస్పెండ్ చేసి పోలీస్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకుని ఆందోళనకు దిగారు. దీంతో ఘట్‌కేసర్ పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థులను శాంతింప చేసేందుకు ప్రయత్నించారు. వార్డెన్ రూప, చీఫ్ వార్డెన్ సత్యనారాయణలను సస్పెండ్ చేసేవరకు ఊరుకునే ప్రసక్తే లేదని చెప్పారు. విషయం కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా ఇద్దరు ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడంతో ఆందోళన విరమిచ్చారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతామని పోలీసులు తెలిపారు.

## ప్రజా ఐక్యతను రక్షించడానికి కృషి

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రదాడిని సిఐటియు తీవ్రంగా ఖండించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దారుణమైన దాడి ఉగ్రవాదం నుంచి వచ్చే నిరంతర ముప్పును, శాంతి-సామరస్యంపై దాని వినాశకరమైన ప్రభావాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోందని ఈ ప్రకటనలో సిఐటియు గుర్తు చేసింది. పర్యాటకులపై దాడి కారణంగా పర్యాటకం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన అనేక మంది శ్రామిక ప్రజల జీవనోపాధి నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ దు:ఖ సమయంలో జమ్మూకాశ్మీర్ ప్రజలకు సిఐటియు సంఘీభావం ప్రకటించింది. భయంకరమైన, అనాగరిక నేరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్రాన్ని సిఐటియు డిమాండ్ చేసింది. దాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఉన్న జమ్మూకాశ్మీర్‌కు చెందిన విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులపై విభజన శక్తులు బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నట్లు వస్తున్న వార్తలపై సిఐటియు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదుల



హింసను కాశ్మీర్ సమాజం ఏకగ్రీవంగా ఖండించినా వారిని లక్ష్యంగా చేసుకుని దుర్మార్గపు ప్రచారం జరుగుతుందని సిఐటియు తెలిపింది. జమ్మూకాశ్మీర్ ప్రజలపై బెదిరింపులు, హింసాత్మక చర్యలు ఆమోద యోగ్యం కావని, విభజన శక్తులు చేసే ఇటువంటి దుష్ట కార్యకలాపాలు ఉగ్రవాదుల ఎజెండాకు మాత్రమే సహాయపడతాయని సిఐటియు హెచ్చరించింది. ఇటువంటి సమయంలో ప్రజల ఐక్యతను రక్షించడానికి, ఉగ్రవాదుల విధ్వంసక కార్యకలాపాలను ఎదుర్కొనడానికి కృషి చేయాలని సిఐటియు తన కార్యకర్తలు, సభ్యులు, కార్మికులు, సామాన్య ప్రజలకు పిలుపునిచ్చింది.

# పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గార్డెన్ లో జరిగిన మాజీ ఎంపీటీసీ అబేదా ఖానం కుమారుడి వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారి వెంట కరీం, ఖయ్యుమ్ రాజా, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జి పటేల్ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వేడ్మ బొజ్జు పటేల్ దంపతులు వివాహ వార్షికోత్సన్నీ ఖానాపూర్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపుతూ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో గడపాలని నాయకులు కార్యకర్తలు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజిద్ మాజి మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయనంద్,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్ షౌకత్ పాషా, నాయకులు అంకం రాజేందర్ కదర్ల గంగ నర్సయ్య,మాజీ కౌన్సిలర్ లు కావాలి సంతోష్, అమణుల్ల ఖాన్,పరిమి సురేష్ ,శంకర్,ఖాజా,అసిఫ్ అలీ,జంగిలి శంకర్, ద్యావతి రాజేశ్వర్,మిర్జా బేగ్ ,మాదిరే సత్యనారాయణ, జహీర్ భాయ్,దాసరి మల్లయ్య, శేషాద్రి,అశోక్,జియా షాకిర్ తదితరులు పాల్గొన్నారు

# పహెల్గంలో పర్యాటకుల పై జరిగిన దాడికి నిరసనగా ఖానాపూర్ బార్ అసోసియేషన్ కోర్టు విధులకు బహిష్కరణ

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఖానాపూర్ పట్టణంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొన్న జమ్మూ కశ్మీర్ లోని పహెల్గం లో జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి మరియు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని , సంఘీభావాన్ని తెలియ జేయడానికి రోజు ఖానాపూర్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి మృతులకు సంఘీభావం తెలపడం జరిగింది, అమాయకుల పైన ముష్కరుల మరణ హోమానికి తీవ్రంగా ఖండిస్తూ వారికి వెంటనే శిక్షించి , మృతులకు ప్రభుత్వ ఆదుకొని,క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి అని ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాత్రరాజం సురేష్ , AGP ఆసిఫ్ అలీ , ప్రధాన కార్యదర్శి P రాజలింగం గారు డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమం లో న్యాయవాదులు ఖాజా,AGP ఆసిఫ్ అలీ, న్యాయవాదులు బాశెట్టి శివ, G. కిషోర్ కుమార్, కమలాకర్, సలీం ఖాన్, సిల్వేరి వేణు, రవి, ఖదీర్, రాసమల్ల అశోక్, ఎర్ర రవి లు పాల్గొన్నారు



# పహల్గంలో పర్యాటకుల పై జరిగిన దాడికి నిరసనగా ఖానాపూర్ ముస్లిం ల ఆధ్వర్యంలో క్రోవొత్తుల ర్యాలీ



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఖానాపూర్ : గురువారం ఖానాపూర్ పట్టణంలో ఖానాపూర్ మండల ముస్లింల ఆధ్వర్యంలో మొన్న జమ్మూ కశ్మీర్ లోని పహెల్గం లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా అక్కడ ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని మరియు సంఘీభావాన్ని తెలియ జేయజేస్తూ విశ్రాంతి భవనం నుండి తెలంగాణ చౌక్ వరకు శాంతి యుత క్రోవొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు అబ్దుల్ మజీద్ షబ్బీర్ పాషా, సలీం ఖాన్,అమణుల్లాహ్ ఖాన్,డా.కె హెచ్ ఖాన్,ఇర్ఫాన్,మౌలానా రైస్, ముఫ్తి రాపే,అఫ్సర్ ఖాన్,అఖీల్ షోయబ్,ముషీర్,ఫైసల్, తదితరులు పాల్గొన్నారు

# శత్రుదేశాలకు దీటైన సమాధానం ఇవ్వాలి



వేల్పూర్ , ఏప్రిల్ 25.అమృత్ తెలంగాణ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. వేల్పూర్ మండల కేంద్రంలో పహల్గాంలో ఉగ్రవాదుల కాల్పు ల్లో మరణించిన వారికి గురువారం ఆయన నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకురాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ.. పహల్గాంలో యాత్రికులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులతోపాటు ప్రోత్సహించిన సంస్థలపై శత్రుదేశాలకు భారత్ దీటైనా సమాధానం చెప్పాలన్నారు. పహల్గాం ఘటనను బీఆర్‌ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. భారత్‌ను ఎదుర్కొనే దమ్ములేక శత్రుదేశాలు పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# పాడే మోసిన మాజీ మంత్రి జోగు రామన్న

## ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్

## అంతిమయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు

## నల్ల రాజేశ్వర్ అమర్ రహే అమర్ రహే అంటూ నినాదాలు





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా మావలా కి చెందిన మాజీ జడ్పిటిసి నల్ల రాజేశ్వర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న తో కలిసి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరై వారి భౌతిక కాయాన్ని పూలమాల వేసింది నివాళిలు అర్పించారు అనంతరం వారి ప్రగాఢ సానుభూతిని తెరిపి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ అంతక్రియలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వాణా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించే క్రమంలో సరకు రవాణా వాహనాలలో ప్రజలని పరిమితికి మించి తీసుకువెళ్తున్న 6 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.









అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రవాణా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించే క్రమంలో సరకు రవాణా వాహనాలలో ప్రజలని పరిమితికి మించి తీసుకువెళ్తున్న 6 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో వాహనాలలో ప్రయాణిస్తున్న ప్రజలకి అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ RTA కూడా పలు సందర్భాలలో రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమీషనర్ మాట్లాడుతూ వాహన యజమానులు సరకు రవాణా వాహనాలలో ప్రజలను తరలించినట్టయితే అట్టి వాహనాలను చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని అన్నారు. వాహన యజమానులకు డ్రైవర్లు కూడా ప్రజల రవాణా చేయము అని చెప్పాలని కోరారు. ప్రజలు కూడా సురక్షితమైన రవాణాను ఎంచుకోవాలని కోరారు. ప్రజా రవాణా వాహనాలలో కూడా పరిమితికి మించి ప్రయాణించరాదని కోరారు. ఒకవేళ తనిఖీ అధికారులు అలాంటి వాహనాలను ఆపి సీజ్ చేసేటప్పుడు దానిలో ప్రయనిస్తున్న ప్రజలు అధికారులని అడ్డుకోకుండా, మీ ప్రాణ రక్షణ కొరకే అని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.

# గాదిగూడ , నార్నూర్ మండలాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి మండలాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది.

## జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గాదిగూఢ లో భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా..



నార్నూర్ మండలం లోని జెల్లపల్లి సుకుమార్ సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



జిల్లా,లోని నార్నూర్ మండలంలో చేపడుతున్న చెరువు పూడిక తీయుత కార్యక్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఉట్నూర్ sub- కలెక్టర్ యువరాజ్ బలం పూర్ గ్రామ చెరువులో పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : శుక్రవారం భూ భారతి అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్, డిసిసిబి చైర్మన్ addi భోజారెడ్డి , సబ్ కలెక్టర్ యువరాజ్ , ANV వైస్ చైర్మన్ మారుతి తో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి , మౌళిక వసతుల కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు ఈ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమం లో భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై తహసిల్దార్ గ్రామస్తులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పలువురు రైతులు భూ భారతి చట్టం పై సందేహాలను కలెక్టర్ కు వివరించిన అనంతరం కలెక్టర్ వారి సందేహాలను నివృత్తి చేశారు.

భూ భారతి కీలకాంశాలు

ధరణి స్థానం లో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేశన్ చేసే ముందు నిర్ణీత కాలం లో విచారణ, భూమి హక్కులు ఏ విదంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు, పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, భూ దార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, అబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ్ రెవెన్యు రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారాలు ఉంటాయని అన్నారు. భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టం పై అవగాహనను కల్పించుకొని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సదస్సులో తహసిల్దార్ విజయనందం ఎంపీడీవో,mpo, రైతులు , తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం రాత్రి మున్సిపల్ అధికారులతో పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ, వేసవి క్యాంపుల నిర్వహణ, తదితర అంశాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పన్నుల వసూలు, రావాల్సిన బకాయిల వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమయానికి పన్నులు చెల్లించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేయనున్న వేసవి శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఈ నెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని, ఆమోదం పొందిన దరఖాస్తుదారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా

కంఠేశ్వర్, ఏప్రిల్ 25 : అమృత్ తెలంగాణ:అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్, మినీ టీచర్స్ అందరికీ మే నెలలో ఒకేసారి సెలవులు అమలు చేయాలని అంగన్‌వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏవో ప్రశాంత్‌తోపాటు ఐసీడీఎస్ సూపరింటెండెంట్ ఇంద్రకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం మే నెలలో ఒకేసారి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లకు వెంటనే సెలవులు ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ చేసిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్లకు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ, జిల్లా నాయకులు మంగమ్మ, శివరాజమ్మ, రాజ్యలక్ష్మి, విజయ, గోదావరి, ప్రమీల, జ్యోతి, లక్ష్మి, వాణి, సునీత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : శుక్రవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో లబ్ధిదారుల జాబితాలో అర్హులను గుర్తించాలన్నారు. నియోజక వర్గాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భూ సమస్యలను సులువుగా తీర్చడమే భూభారతి చట్టం యొక్క ముఖ్య లక్ష్యం
## బన్సపల్లి భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలు తీరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం దిలావార్ పూర్ మండలం బన్సపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన భూభారతి చట్టం ప్రజలకు ఎంతగానో మేలు కలుగుతుందన్నారు. గతంలో రైతులకు ఎన్నో రకాల భూ సమస్యలు ఉండడం వల్ల, వారికి ప్రభుత్వాలు అందించు రుణాలు, సబ్సిడీ పథకాలు అందక ఎంతగానో నష్టపోయారని అన్నారు. భూభారతి చట్టం వల్ల ఈ సమస్యలన్నీ తొలగిపోయి, ప్రజలకు అన్ని రకాల రుణాలు అందుతాయి అని తెలిపారు. గత చట్టంలోని అంశాలను సరళతరం చేయడం వల్ల భూముల రిజిస్ట్రేషన్, వారసత్వ పట్టా మార్పిడి, తదితర అంశాలు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ఇక నుంచి భూసమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరగనవసరం లేదు అని తెలిపారు. అధికారులంతా తమకు వచ్చిన భూసమస్యలను చట్టం ప్రకారం విధించిన నిర్దిష్ట గడువులోపల పరిష్కరించాల్సిందే అని అన్నారు. సాదా బైనమా ప్రక్రియ అమలులోకి వస్తుందని తెలిపారు. భూభారతి చట్టం పూర్తిస్థాయిలో అమలులోకి రాగానే భూ సమస్యలు ఉన్న ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుకు హాజరైన పలువురు ప్రజలు తమ భూ సమస్యల విషయాన్ని



కలెక్టర్ దృష్టికి తీసుకరగా, కలెక్టర్ వారికి సమాధానాలు ఇచ్చారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, తహసిల్దార్ అజీజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, మండల ప్రత్యేక అధికారి శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం అమలుతో మండల స్థాయిలోనే ప్రజల భూ సమస్యల పరిష్కారం
## లక్ష్మణచందా భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : భూభారతి చట్టం అమలు ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ మండల స్థాయిలోని పరిష్కారానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం లక్ష్మణచందా మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలు ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ సులభంగా వేగంగా పరిష్కరించేందుకు వీలు పడుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, తదితర అంశాల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్న వాటికి నిర్నిత గడువు ఉంటుందని, ఆ గడువు లోపలే అధికారులు వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమస్యలు మండలంలోని తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు. క్రయవిక్రయాల ద్వారా పట్టా మార్పిడి, వారసత్వ పట్టా మార్పిడి వంటి అనేక పనులు సులభతరంగా చేసుకోవచ్చన్నారు. ఈ నూతన భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రజలకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు. సాదాబైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వల్ల ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళతరం చేయడం వల్ల అధికారుల చుట్టూ మాటిమాటికి తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, మండల ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఇతర అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

## ఎన్నో రోజుల కసరత్తు తర్వాత భూభారతి చట్టం అమలు
## సారంగాపూర్ భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : భూభారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కారమౌతాయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ చట్టాల నిపుణులు, అనుభవజ్ఞులైన రెవెన్యూ ఉద్యోగులు, న్యాయ నిపుణులు ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను ఆధ్యయనం చేసి, ఎన్నో రోజులు సుదీర్ఘ కసరత్తు చేసిన తర్వాత ఈ పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన భూభారతి చట్టం ద్వారా గ్రామస్థాయిలోని రెవెన్యూ రికార్డుల నిర్వహణ పటిష్టంగా మారుతుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ధరణి చట్టం అమలుకు ముందు భూముల క్రయ, విక్రయాలకు సాదా బైనామా పద్ధతి ఉండేదని, ధరణి అమలులోకి వచ్చిన తర్వాత సాదా బైనామా నిలిచిపోయిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానున్నందున ఎంతోమంది రైతుల భూ సమస్యలు తీరనున్నట్లు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాలలో రైతుల భూముల హద్దులకు సంబంధించి వివరాలు వ్యాపుల రూపంలో పొందుపరచబడతాయన్నారు. భూకమతాలకు భూదారుకార్డులు రూపొందించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్యాధికారి రాజేందర్ తదితరులతో కలిసి గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు.

వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమలు వ్యాపించకుండా ఉండి మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారి బాలిక్ అహ్మద్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మతం కంటే మానవత్వం గొప్పది..పహల్గామ్ దాడిని ఖండించిన లక్ష్మణచాంద ముస్లిములు



లక్ష్మణచాంద :అమృత్ తెలంగాణ: జమ్మూ కశ్మీర్ పహల్గాంలో జరిగిన దాడి పిరికిపందల చర్య అని మండలం లోని ముస్లిములు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. భారతదేశం లాంటి లౌకిక రాజ్యంలో మతాన్ని బట్టి దాడులు చేయడం దుర్మార్గమన్నారు. మృతులకు సంఘీభావంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ, సేవ్ కశ్మీర్ ,మతం కంటే మానవత్వం గొప్పదని నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారతీయులందరమూ కలిసి కట్టుగా ఉండి,దాడులనుతిప్పికొట్టాలని పేర్కొన్నారు. దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అల్లాని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో లక్ష్మణచాంద జామా మసీదు కమిటీ సభ్యులు, మజీద్ ఇమామ్ అబ్రార్, మొహమ్మద్ ఆదిల్, మహమ్మద్ షఫీ, సిరాజ్, అస్గర్, అజార్, అఫ్జల్, దిల్షాద్, షాదుల్లా , గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనతో విసుగు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జిల్లాలోని తాంసి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో సుమారు 250 కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి అప్పులు చేస్తుంది కానీ అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని కొనియాడారు. అనిల్ జాదవ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఆదివాసీ సాంప్రదాయాలను కాపాడుకోవాలి: నర్సింగరావు

సిర్పూర్ (యు):అమృత్ తెలంగాణ: తరతరాలుగా వస్తున్న ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం నువ్వు శుభకార్యంలో పాల్గొన్న ఆయన ప్రజలతో మాట్లాడారు. ఆదివాసి సమాజంలో నిర్వహించబడుతున్న ప్రతి శుభకార్యం సాంప్రదాయం ప్రకారమే జరగాలన్నారు. పెండ్లిళ్లు, శుభకార్యాల సమయంలో వివిధ రకాల బహుమతులు ఇచ్చే బదులు ధర్మ గురువు పండర్ కుప్పర్ లింగో, పెర్స పెన్ చిత్రపటాలను బహూకరించడం ఎంతో మంచిదని తెలిపారు. దీని వల్ల వారి గురించి చర్చ జరుగుతుందని, ప్రతి ఒక్కరికి తెలుసుకునే



వస్తుందన్నారు. ఆదివాసి సంప్రదా యాలకు పునాతన కాలం నుంచి ఎంతో ప్రత్యేక విలువలు ఉన్నాయని వెల్లడించారు. వాటిని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆత్రం చొక్కా రావు, రమేష్, జ్యోతి రాం, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో భారీ అగ్ని ప్రమాదం.. 2.5 కోట్లు ఆస్తి నష్టం

మంచిర్యాల అర్బన్:అమృత్ తెలంగాణ: మంచిర్యాల జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లా కేంద్రం లోని ఎంసీసీ క్వారీ రోడ్డులో ఉన్న శివశక్తి బేలింగ్ యూనిట్ ప్లాస్టిక్ గోదాంలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో గోదాంలో ఉన్న ప్లాస్టిక్, తుక్కు సామాగ్రి కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, గోదావరిఖని నుంచి వచ్చిన నాలుగు ఫైర్ ఇంజన్లతో గంటల తరబడి కష్టపడి మంట లను ఆర్పి వేశారు. భారీ అగ్ని ప్రమాదంతో గోదాం చుట్టూ ఉన్న దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అగ్నిప్రమాదానికి సంబంధించి



తమకు రాత్రి 12 గంటల సమయంలో సమాచారం అందిందని మంచిర్యాల ఫైర్ స్టేషన్ అధికారి దేవేందర్ తెలిపారు. దీంతో నాలుగు ఫైర్ ఇంజన్లతో దాదాపు మూడున్నర గంటల పాటు శ్రమించి మంటలు అదుపు చేశామన్నారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని వెల్లడించారు. సుమారు రూ. 2.5 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్లు చెప్పారు. గత నెల 7న ఎంసీసీలోని ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌కేజీఎస్ సంస్థకు సంబంధించిన గోబర్ గ్యాస్‌కు వాడే ప్లాస్టిక్ పైకప్పులు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంనికి గురైన విషయం తెలిసిందే.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు కృషి.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, ఏప్రిల్ 25:అమృత్ తెలంగాణ: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నిధులు రూ.2 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుట్లలో ప్రజల సౌకర్యార్థం రూ.12 కోట్లతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సహకారంతో వంద పడకల ఆసుపత్రిని నిర్మించినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఆసుపత్రి అభివృద్ధికి సహకరించడం లేదన్నారు. ఆసుపత్రిలో వైద్య పరికరాలు అందుబాటులో లేవని, అవసరమైన స్టాఫ్ ను నియమించలేదని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రులను పలుమార్లు కలిసి ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించినట్లు తెలిపారు ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు శుద్ధమైన జలాన్ని అందించేందుకు ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాశిరెడ్డి మోహన్ రెడ్డి, అన్వర్, రవీందర్,



ఆనంద్, ఆసుపత్రి సూపరిండెంట్ సునీతారాణి, వైద్యులు వినోద్, రమేష్, రామకృష్ణ, ఉదయ మార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వశ్రీరాంపూర్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న జర్నలిస్టులు



కాల్వశ్రీరాంపూర్, అమృత్ తెలంగాణ: కాశ్మీర్లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి క్యాండిల్ లో వెలిగించి మౌనం పాటించారు. పహల్గాం ఘటనను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కాల్వ రామచంద్రారెడ్డి గృహం వరకు క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ సందర్భంగా ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు. అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సోన్నాయిటెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్, సిద్ధం సదానందం, బాలే శివ ప్రసాద్, మేకల మల్లేశ్, శ్రీమంతుల కొండాల్, అనంతరెడ్డి, గాదర్ల వెంకట్ రాజం, మెట్టు మధూకర్, దుర్గం మల్లేష్, జీలుకర రమేష్, ముస్కు అశోక్, రామగల్ల సురేష్, వడ్లూరి రాజేశ్వరరావు, ఒడ్నలఅజయ్, బెజ్జాల ప్రభాకర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కౌలు రైతు వరి పంట దగ్ధం.. రూ.50 వేల పంట నష్టం

చిగురుమామిడి, ఏప్రిల్ 25:అమృత్ తెలంగాణ: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు కౌలు రైతుకు చెందిన వరి పంట దగ్ధమైంది. బాధితుడి కథనం ప్రకారం.. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సుకోషి విజ్జగిరి రాయిని చెరువు వద్ద గల తన వరి పంటను హార్వెస్టర్ తో కోయించాడు. అందులో ఉన్న వారి కొయ్యకాళ్లను తొలగించేందుకు శుక్రవారం నిప్పంటించాడు. నిప్పు వరి కోయ్యతో పాటు పక్కనే ఉన్న సుకోసి రాజయ్యకు చెందిన వ్యవసాయ భూమిని కౌలు చేస్తున్న పోతుల రమేష్ వరి పంట కుప్పలు దగ్ధమైంది. సుమారు రూ.50 వేలు విలువగల వరి పంట అగ్నికి బూడిదైనట్లు బాధితుడు రమేష్ కన్నీరు మున్నీరుగా విలిపించాడు. వెంటనే సమాచారం తెలుసుకున్న గ్రామానికి చెందిన కానుగంటి సత్యం సంబంధిత ఏఈఓ అఖిలకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకుని దగ్ధమైన వరి కుప్పలను పరిశీలించి ఆర్ఐ కి సమాచారమిచ్చారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు రమేష్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# కేసీఆర్ ది పదేండ్ల పాలనలో సంక్షేమం.. రేవంత్ రెడ్డి 17 నెలల పాలన విధ్వసం.

కంటేశ్వర్ ఏప్రిల్ 25 :అమృత్ తెలంగాణ: కేసీఆర్ పాలనలో 10 ఏండ్ల పాలన సంక్షేమం కోసమైతే.. రేవంత్ రెడ్డిది 17 నెలల పాలన విధ్వంసమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి ఆయన శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని, 15 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజలకు విముక్తి కలిగించిన పార్టీ కేసీఆర్ పార్టీ అని గుర్తు చే శారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 10 ఏండ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా కేసీఆర్ నిలబెట్టారని, కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే



తెలంగాణ ను విధ్వంసం చేశారని ఎద్దేవా చేశారు. అధికారం కోసం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని మండిపడ్డారు. అంతేకాక రాష్ట్రంలో పోలీసు నిరంకుశ పాలన నడుస్తోందని ఆరోపించారు.

# ఐఏఎస్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని సన్మానించిన సీపీ సాయిచైతన్య

వినాయక నగర్,ఏప్రిల్ 25 :అమృత్ తెలంగాణ: డిచ్పల్లి సర్కిల్ పరిధిలోని జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ లో జే గోవిందరావు హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఆయన కుమారుడు జె.సాయి చైతన్య యూపీఎస్ సీలో లో 68వ ర్యాంకు సాధించి ఐఏఎస్ అయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న సీపీ సాయిచైతన్య శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఐఏఎస్ సాధించిన జే సాయి చైతన్య ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24/7 విధులు నిర్వహిస్తూ తమ పిల్లలను చక్కని చదువులు చదివించి ఉన్నత స్థాయి అధికారులు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదివించి తమ



పిల్లలు భవిష్యత్ ను చక్కని మార్గంలో పెట్టేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సీపీ సూచించారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కోర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు



పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com